వాచ్‌మన్ ఇంట్లో చోరీ

బడంగ్‌పేట, మార్చి 12: ఇంట్లో దొంగలు పడి నగదు, బంగారం ఎత్తుకెళ్లారు. ఈ ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ కథనం ప్రకారం.. వనపర్తి జిల్లాకు చెందిన పద్మ, హన్మంతు దంపతులు. రెండేళ్ల కిందట బతుకు దెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి, హస్తినాపురంలోని బిల్డర్ శ్రీనివాస్ మోహన్ వద్ద వాచ్‌మన్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజామున దుండగులు వీరి ఇంట్లోకి చొరబడి.. రూ.3 లక్షలు విలువజేసే బంగారం, మొబైల్ ఫోన్ ఎత్తుకెళ్లారు. ఈ దంపతుల ఇద్దరు పిల్లలకు సంబంధించిన ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లు కూడా దొంగలు ఎత్తుకెళ్లారు. కూతురు పెండ్లి కోసం ఇంట్లో దాచిన డబ్బును సైతం ఎత్తుకెళ్లారంటూ బాధితులు మీర్‌పేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

యువకుడికి కత్తి పోట్లు

బండ్లగూడ, మార్చి 12: హోటల్‌లో పని చేసే యువకుడిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడి చేశారు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం.. అత్తాపూర్ స్టార్ హోటల్‌లో పని చేసే యువకుడు నితీష్ తన పనులను ముగించుకుని ఇంటికి వెళ్తుండగా.. నంది ముస్తాయిగూడ వద్ద అతడిపై గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు కత్తితో దాడి చేశారు. ఈ దాడిలో నితీష్ కత్తి పోట్లకు గురయ్యాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. బాధితుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సివిల్ వర్క్స్ ఇప్పిస్తానంటూ..

- రూ.కోట్లు తీసుకొని టోకరా వేసిన మిషన్ భగీరథ ఏఈ
- విదేశాలకు వెళ్తున్న రాహుల్‌ను పట్టుకున్న పోలీసులు

రాహుల్

కీసర, మార్చి 12: సివిల్ పనులు ఇప్పిస్తానంటూ కాంట్రాక్టర్ల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, విదేశాలకు వెళ్తున్న మిషన్ భగీరథ ఏఈ(సస్పెండ్)పై కీసర పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎనిమిది నెలల కిందట రాహుల్ మిషన్ భగీరథ కీసర మండల ఏఈగా పనిచేశాడు. అతడు ఆన్‌లైన్ గేమ్స్, రమ్మీలాంటి పలు బెట్టింగ్ గేమ్స్‌కు బానిసై.. సుమారు రూ.15 కోట్ల వరకు పలువురి వద్ద అప్పులు చేశాడు. చేసిన అప్పులు తీర్చేందుకు కొత్త నాటకానికి తెరలేపాడు. కీసర మండలంలోనే కాకుండా.. ఇతర ప్రాంతాల్లో కాంట్రాక్టర్లకు సివిల్ పనులు ఇప్పిస్తానంటూ సుమారు 37 మందిని నమ్మించి.. వారి వద్ద నుంచి రూ.15 కోట్ల వరకు తీసుకున్నాడు. ఈ వ్యవహారం ఉన్నతాధికారులకు తెలియడంతో అతడిని మిషన్ భగీరథ ఏఈ పోస్టు నుంచి ఆరు నెలల కిందట సస్పెండ్ చేశారు. రాహుల్‌కు సహకరించిన మరో అధికారిని సైతం విధుల నుంచి తప్పించారు. డబ్బులిచ్చిన బాధితులందరు ఒక్కటై కీసర పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు అతడిపై కీసర పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. అతడు కొన్ని నెలలుగా పరారీలో ఉన్నాడు. సోమవారం అతడు ఇండియా నుంచి విదేశాలకు పారిపోతుండగా.. ఢిల్లీ విమానాశ్రయంలో పోలీసులు పట్టుకున్నారు. ఢిల్లీ పోలీసులు అతడిని సోమవారం రాత్రి కీసర పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి, అప్పగించారు. కీసర పోలీసులు అతడిని విచారించారు. రాహుల్ భార్య, తల్లిదండ్రులు కూడా ప్రభుత్వ ఉద్యోగులే. చాలా మందికి డబ్బులు ఇస్తామంటూ రాహుల్ కుటుంబీకులు ఒప్పుకున్నారని, డబ్బులు ఇవ్వడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

రిమాండ్‌కు రాహుల్..

రాహుల్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు కీసర ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు. 2022 నుంచి రాహుల్ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసయ్యాడని, మొబైల్ అప్లికేషన్‌లో సాట్ స్పోర్ట్స్‌ను ఇన్‌స్టాల్ చేసి, తెలివిగా ఒక ఐడీని సృష్టించాడని ఇన్‌స్పెక్టర్ చెప్పారు. డబ్బులు సంపాదించాలన్న దురాశతో అతడు గేమ్స్ ఆడినట్టు తెలిపారు. మిషన్ భగీరథలో కాంట్రాక్టర్ల కోసం ఎక్కువ పనులు, వర్క్ ఆర్డర్ల కోసం ప్లాన్ చేశాడని, రూ.2 లక్షల నుంచి రూ.5లక్షల వరకు నకిలీ వర్క్ ఆర్డర్లు, ప్రొసిడింగ్‌లను సిద్ధం చేసి, కాంట్రాక్టర్ల వద్ద భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నాడని చెప్పారు. చాలా మందికి కాంట్రాక్టు పనులు ఇప్పిస్తానంటూ.. అతడు తయారు చేసిన నకిలీ వర్క్ ఆర్డర్ ప్రొసిడింగ్స్‌ను జారీచేసి, తన స్నేహితుడు సాయి ద్వారా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంతకాన్ని ఫోర్జరీ చేశాడని, చాలా మంది నుంచి సుమారు రూ.8 కోట్ల వరకు వసూలు చేశాడని తెలిపారు. కాంట్రాక్టర్ల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పెట్టాడని, బాధితుల ఫిర్యాదు మేరకు రాహుల్‌పై కేసు నమోదు చేసి, అతడిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించామన్నారు.

నకిలీ పాస్‌పోర్టు కేసులో..

ముగ్గురు ఏఎస్ఐలకు బెయిల్ మంజూరు

నాంపల్లి కోర్టులు, మార్చి 12 (నమస్తే తెలంగాణ): నకిలీ పాస్‌పోర్టు కేసులో మీసేవ యజమాని కొప్పిశెట్టి కళ్యాణ్, మారేడ్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న తిప్పన్న, పంజాగుట్ట ట్రాఫిక్ ఏఎస్ఐ షేక్‌నజీర్ భాషా, వెంకటేశ్వర్లుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ.. మంగళవారం 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీ చేశారు. రూ.15వేల చొప్పున ఇద్దరి పూచీకత్తును జమానత్‌గా కోర్టుకు సమర్పించాలని, ప్రతి శుక్రవారం సీఐడీ కార్యాలయానికి వెళ్లి సంతకం చేయాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. కస్టడీలో నలుగురు నిందితులు తెలిపిన వివరాల ప్రకారం.. అధికారులు చెన్నైకు పయనమయ్యారు. ఈ కేసుతో సంబంధమున్న మరికొందరిని అదుపులోకి తీసుకోనున్నారు. ప్రధాన నిందితుడు సత్తార్‌తో ఏర్పడిన పరిచయాల వల్ల శ్రీలంక జాతీయులకు భారత పాస్‌పోర్టులను తయారు చేసి విదేశాలకు పంపించారు. పాస్‌పోర్టులను రూపొందించేందుకు నకిలీ పత్రాలను, నకిలీ చిరునామాలతో నకిలీ సర్టిఫికెట్లను తయారు చేశారు. నకిలీ పాస్‌పోర్టులను పొందిన 100 మంది శ్రీలంకకు చెందిన వారు విదేశాల్లో ఉన్నారు. వారందరి జాబితాను సేకరించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. 23వ నిందితుడి వరకు అందరూ బెయిల్‌పై విడుదలయ్యారు.

ఆశ్రయమిస్తే.. నగలు చోరీ

బంజారాహిల్స్, మార్చి 12: బంధువుల ఇంట్లో ఆభరణాలతో పాటు నగదు తస్కరించిన యువతిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. జూబ్లీహిల్స్ రోడ్ నం. 2లోని శ్రీ నిలయం అపార్ట్‌మెంట్స్‌లో నివాసముంటున్న డా. సునీత ప్రసాద్ ఇంట్లో ఆమె సోదరుడి కుమార్తె సౌమ్య(23) ఉంటున్నది. ఈ నెల 6న డా.సునీత క్లినిక్‌కు వెళ్లిపోయారు. ఆ సమయంలో ఇంట్లోంచి వెళ్లిపోయిన సౌమ్య.. ప్రేమ వివాహం చేసుకుని, మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. అక్కడి నుంచి సౌమ్య సోదరుడు సందీప్ జరిగిన విషయాన్ని ఫోన్ ద్వారా డా.సునీత ప్రసాద్‌కు తెలిపాడు. దీంతో అదేరోజు రాత్రి మీర్‌పేట పీఎస్‌కు వెళ్లిన సునీత.. మరుసటి రోజు ఉదయాన్నే ఇంటికి తిరిగి వచ్చింది. బెడ్‌రూమ్‌లో ఉన్న సీక్రెట్ లాకర్ తెరిచి ఉండటాన్ని గమనించిన ఆమె.. లాకర్‌లో ఉన్న రూ. 6 లక్షల నగదు, 4.8 తులాల బంగారు ఆభరణాలు పోయినట్టు గుర్తించింది. లాకర్ నంబర్ కేవలం సౌమ్యకు మాత్రమే తెలుసునని, ఇంట్లోంచి వెళ్లిపోతూ నగదు, ఆభరణాలు తస్కరించి ఉండవచ్చని డా. సునీత ఈ నెల 9న జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు.. నిందితురాలిపై ఐపీసీ 380 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

పేదల స్థలంపై కార్పొరేటర్ జులుం..!

- నకిలీ డాక్యుమెంట్ సృష్టించి కబ్జా
- జవహర్‌నగర్ పీఎస్‌లో బాధితుడి ఫిర్యాదు

న్యాయం చేయాలంటూ వేడుకుంటున్న బాధితులు

జవహర్‌నగర్, మార్చి 12: పేదల స్థలంపై ఓ కార్పొరేటర్ జులుం ప్రదర్శించాడు. ఏకంగా తప్పుడు నోటరీ పత్రాలు సృష్టించి, విద్యుత్ మీటర్‌ను సైతం మార్చేశాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బీజేఆర్ నగర్‌లో చోటు చేసుకుంది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం... జవహర్‌నగర్‌కు చెందిన వడ్లకొండ రాజు 2015లో 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేశాడు. ఆ ప్లాటులో అదనపు గదులు నిర్మించేందుకు రాజు ఏర్పాట్లు చేస్తుండగా.. స్థానిక కార్పొరేటర్ ఆ స్థలం వద్దకు రావొద్దంటూ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఆ ప్లాట్‌ను స్థానిక కార్పొరేటర్ పల్లపు రవి తన అనుచరులతో కలిసి కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. ఇంటికి ఉన్న పాత మీటర్‌ను తొలగించి, అక్రమ మార్గంలో కొత్త మీటర్‌ను తీసుకొచ్చి, ఆ రూమ్‌కి పెట్టి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నాడంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, న్యాయం చేయాలని బాధితుడు పోలీసులను వేడుకున్నాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★ శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL

★ చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

TRAINING

★ Acting Training Classes @ Film Nagar. Age: 16 years to 45 years. House wifes also can join. Film Nagar, Jubilee Hills, Hyderabad. Call: 9063634534. NT-328301

MEANS OLD AGE HOME

★ వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

PLOT FOR SALE

★ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★ కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★ Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567 1 Week only. NT-320385

యాదాద్రి To భద్రాచలం హైవే

★ వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★ బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE

★ హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

HMDA PLOTS

★ వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

FLAT FOR SALE

★ Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★ Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★ Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★ Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE

★ కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED

jobs Apply Now!

★ Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

★ సెక్యూరిటీ గార్డ్స్, M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్ మియాపూర్. రూమ్ ఫ్రీ. 15-30 వేలు, ఏజ్: 50 ఇయర్స్ లోపు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-313895

★ ప్రముఖ రియల్ ఎస్టేట్స్ కం॥లో టెలికాలర్స్ & మార్కెటింగ్ చేయుటకు (M/F) - 10 No. కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ 15K-30K + ఇన్సెంటివ్స్ డైరెక్ట్ కం॥. ఫోన్: 8499900095. ఆఫీస్ @ హబ్సిగూడ, site @ యాదాద్రి. NT-311866

FIELD SUPPORT ENGINEERS

★ Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★ I, Celime Aruna W/o. Gogune Suresh Kumar R/o. H.No. 5-180/2, Shivaji Nagar Meerpet Saroornagar Mandal Old Balapur Mandal New K.V Ranga Reddy, Telangana -500097 have changed my name to Gogune Aruna. NT-32982

CHANGE OF NAME

★ I, SRIVATSAVA REDDY S/o. SUDHAKAR REDDY R/o. 2-2-129/11/18, Vijayapuri Colony, Uppal, Hyderabad, Medchal-Malkajgiri District, Telangana-500039 have changed my name to RAJYESHWAR REDDY for all purpose. NT-09844

★ I, Ashwini Niraj Parate W/o, Niraj Ashokrao Parate R/o 2243/151, Sankalp Nagar, Wathoda Layout, Nagpur City-440008, Now Residing At Chandanagar, Hyderabad have changed my name to Ashwini Manohar Limje. NT-10455

★ I, Kallu Aravind Reddy S/o. K.Venkat Reddy, R/o. Plot No.75, Road No.6, Srirama Ayodya Nagar, Hasthinapuram, Ranga Reddy District -79, my son name was recorded in birth certificate as KARAN REDDY KALLU as per my son horoscope and numerology, I want to change my son name as "KALLU RIYYANSH REDDY" for his bright future. NT-319487

★ I, MANGAMMA CHEERIKA W/o. J.DEVENDER REDDY, R/o H.No. 2-3-712/A, Lalithanagar, Sai Nagar Colony, Hayath Nagar, R.R.Dist, T.S-500068, Hence Changed my name as "JAKKA VANI" for all further purpose NT-RAJEEV

★ I, Madipadiga Chandra Shekar S/o. Madipadiga Bhoomaiah R/o. H.No: 12-55/1, Jagadevpur Village, Siddipet Dist, 502281, Telangana Changed my name from: Madipadige Chendra sekhar to Madipadiga Chandra Shekar NT-319993

★ I, JAGAN MOHAN REDDY NALLABOL, S/o. NALLABOLU SANJEEVA REDDY, R/o. H.No. 28-01, Plot No. 117, Rd. No.2, KRR Hills, Near Chaitanya Hills, Almasguda, Meerpet, Rachakonda - R.R. Dist, 500097, TS, Changed my name as JAGAN MOHAN REDDY NALLABOLU NT-311808

★ I, GIRIJA REDDY NALLABOL, W/o. NALLABOLU SANJEEVA REDDY, R/o. H.No. 28-01, Plot No. 117, Rd. No.2, KRR Hills, Near Chaitanya Hills, Almasguda, Meerpet, Rachakonda-R.R. Dist, 500097, TS, Changed my name as GIRIJA REDDY NALLABOLU NT-311808

★ I, K. Rithwik Kedari, S/o. K. Ravi Kumar, R/o. Dammaiguda, Keesara(M), M.M.Dist., I have changed my name as KUNCHARAPU RITHWIK KEDARI for all future purpose. NT-PAR

★ I, REGALAGADA VENKATA SAI ASWANI D/o VENKATESWARLU .R , R/o H.No.45-3-100, Dwarakanagar Colony, Badangpet, P.O. Badangpet, Dist: K.V.Rangareddy, Telangana, Changed my Name as REGALAGADDA VENKATA SAI ASWANI. NT-MBNR

★ I, R. LAKSHMI DEVI W/o VENKA TESWARLU. R, DOB:13-07-1986 (Old) R/o H.No.45-3-100, Dwarakanagar Colony, Badangpet, P.O. Badangpet, Dist: K.V.Rangareddy, Telangana, Changed my Date of Birth is 13-06-1986 (New). NT-MBNR

LOST

★ I, Swarna Devadanam S/o. Late Lazar R/o. 2-17-19/59/A/3, Sairam Nagar Colony, Uppal, Hyderabad, Medchal - Malkajgiri Dist-39, I Lost may Passport Bearing No U7471211 if any found please call: 9553477585. NT-319994

★ I, Mekala Basant Kumar S/o. Late Mekala Babaiah, Lost my Original ID Card No: 2408790, issued by ICICI Bank, Stating from while he was Travelling from 6 No. JN Road Amberpet, If anybody found please Cont: 9391539005. NT-327960

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ. 400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ. 75/- Cell: 9848077857

అత్తాపూర్, పేరేడ్‌పల్లి : 9182777202 | మల్కాజిగిరి, E.C.I.L: 9182777125 | లక్డీకపూల్, మెహదీపట్నం : 9182777126 | ఉప్పల్, తార్నాక : 9182777806 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | బంజారాహిల్స్ : 9182777805 | B.N.రెడ్డి నగర్, హుడాకాలనీ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ప్రజారోగ్యంపై.. మరిన్ని పరిశోధనలు అవసరం

ఐఐపీహెచ్‌హెచ్ డైరెక్టర్ ప్రొ. మధుబాల

శంకుస్థాపన చేస్తున్న అధికారులు

వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 12: ప్రజారోగ్యంపై నిరంతర పరిశోధనలు జరగాలని ఐఐపీహెచ్‌హెచ్ డైరెక్టర్ ప్రొ. మధుబాల అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ హైదరాబాద్ (ఐఐపీహెచ్‌హెచ్), సైరస్ పునే వాళ్ల సెంటర్ ఫర్ ఇన్‌ఫెక్షియస్ డిసీజస్ అండ్ ప్యాండమిక్ ప్రివెన్షన్‌తో జరిగిన ఒప్పందం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వచ్చే రోగాలు, అంటు వ్యాధులను ఎదుర్కోవడానికి అంకితమైన మార్గదర్శక కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వీపీఎఫ్ నుంచి ఐఎన్‌ఆర్ రూ. 25 కోట్ల విరాళం ద్వారా మద్దతు తెలిపిందన్నారు. సెర్వికల్ క్యాన్సర్‌కు వ్యాక్సినేషన్‌పై సహకరించాలన్నారు. ఐఐపీహెచ్‌హెచ్‌కు యూనివర్సిటీ హోదా కల్పించేందుకు విద్యామంత్రిత్వ శాఖ ఈ నెల 11న ఇండెంట్ జారీ చేసిందని గుర్తు చేశారు. డా. సంజయ్ జోడ్‌పే మాట్లాడుతూ.. జాతీయ సహాయకుల సాంకేతికత సహాయాన్ని అందిస్తూ రూ. 30 కోట్ల గ్లోబల్ గ్రాంట్‌ను పొందామన్నారు. సైరస్ పునే వాళ్ల సెంటర్ ఫర్ ఇన్‌ఫెక్షియస్ డిసీజస్ అండ్ ప్యాండమిక్ ప్రివెన్షన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీనాథ్ రెడ్డి, డా. సుధాకర్ రెడ్డి, సచింద్ర నాథ్, మదుమోహన్, డా.రఘుపతి అంచెల తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

అరెస్టయిన శరత్‌చంద్ర

మల్కాజిగిరి, మార్చి 12: అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తిని మల్కాజిగిరి పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై కృష్ణ మాల్ కథనం ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున నర్సింహారెడ్డి నగర్ రైల్వే ట్రాక్ పక్కన ఓ ఆటో ఆగి ఉంది. అటుగా వెళ్తున్న పోలీసులకు అనుమానం వచ్చి.. యువకుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు తెలిపాడు. విచారణలో అతడు భువనగిరికి చెందిన శరత్‌చంద్ర (32) అని, ఆటో డ్రైవర్ అని తేలింది. ఆటోలో 40 బస్తాల (క్వింటాళ్లు) రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నాడని, కేసు నమోదు చేసి, శరత్‌చంద్రను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

పోలీసు అవతారమెత్తి..

మసాజ్ సెంటర్ల వద్ద డబ్బులు వసూలు
రాయదుర్గంలో అరెస్టు

సాయికిరణ్ తేజ

సాయికిరణ్ తేజ తయారు చేసుకున్న నకిలీ ఐడీ కార్డు

శేరిలింగంపల్లి, మార్చి 12: పోలీసు అవతారమెత్తి.. మసాజ్ సెంటర్ల నిర్వాహకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఓ వ్యక్తిని రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గుడి మల్కాపూర్‌కు చెందిన మరికొండ సాయికిరణ్ తేజ (30) సులభంగా డబ్బు సంపాదించేందుకు పోలీసు అవతారమెత్తాడు. క్రైమ్ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ పేరిట నకిలీ ఐడీ కార్డు తయారు చేసుకున్నాడు. ఆ కార్డు చూపించి.. తాను పోలీసునంటూ మసాజ్ సెంటర్ల నిర్వాహకులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నాడు. హైటెక్ సిటీ పరిధిలో గత కొన్ని రోజులుగా ఈ తరహా ఘటనలు వెలుగు చూడగా.. మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు నిఘా పెట్టారు. రాయదుర్గం ఫార్చున్ అపార్ట్‌మెంట్ 5వ ఫ్లోర్‌లో ఉన్న స్టార్ వెల్‌నెస్ అండ్ ఫ్యామిలీ సెలూన్‌కు సోమ, మంగళవారాల్లో వచ్చిన సాయికిరణ్ తేజ.. తాను పోలీసునంటూ యజమానిని బెదిరించాడు. రూ.10 వేలు వసూలు చేస్తుండగా మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నిందితుడి నుంచి రూ.10 వేల నగదు, ఓ ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, రాయదుర్గం పోలీసులకు అప్పగించారు. సాయికిరణ్‌పై కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు.. అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

యువకుడి ఆత్మహత్య

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 12: కుటుంబ సభ్యులకు భారంగా మారుతున్నానని మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మహారాష్ట్రకు చెందిన ఫిరోజ్‌ఖాన్ కుమారుడు ఇర్షాద్ ఖాన్(21) ఒవైసీ హిల్స్ చాంద్‌తార మసీదు ప్రాంతంలోని అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నాడు. రెండు నెలలుగా ఖాళీగా ఉంట